

## ఎస్టీల హోదా కల్పించాలి

- మాలి కులస్తుల జీవితాల్లో వెలుగులు నింపాలి
- కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు మాలి మహా సంఘం విన్నపం..
- సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పెట్కులే..

-శెనార్తి మీడియా, ఆదిలాబాద్:

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆంధ్రాలో ఎస్టీలుగా ఉండి తెలంగాణ ప్రాంతంలో బిసి లుగా ఉండడం చేత ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్య ,ఉద్యోగ రంగాల్లో వెనుకబడిపోతున్నామని మహాత్మ జ్యోతిరావు పూలే వారసులైన మాలి కులస్తులు గత 25 సంవత్సరాలుగా ఎస్టీ హోదా కల్పించాలని అనేక ఉద్యమాలు చేసిన సందర్భంగా అన్ని రాజకీయ పార్టీలు మాలిలకు ఎస్టీ హోదా కల్పిస్తామని ప్రకటించి అందరి సహకారంతోనే అసెంబ్లీలో ఎస్టి హోదా బిల్లు తీర్మానం పాసై బిల్లు కేంద్రానికి పంపడం జరిగిందని అది కేంద్రం వద్ద పెండింగ్లో ఉందని దాన్ని రాజకీయాలకతీతంగా అన్ని రాజకీయ పార్టీలు పార్లమెంట్లో బిల్లు ప్రవేశపెట్టి పాసయ్యేలా చేసి మాలీలకు ఎస్టి హోదా కల్పించి మాలి కులస్తుల జీవితాల్లో వెలుగులు నింపాలని అఖిల భారతీయ మాలీ మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పెట్కులే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను అభ్యర్థించారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని మహాత్మ ఫులే గెస్ట్ హౌస్ లో ఆయన మాట్లాడుతూ మాలి కులస్తులందరూ ఎంతో ఆశతో ఎస్టీ హోదా కోసం ఎదురుచూస్తున్నారని మాలిలకు ఎస్టీ హోదా కల్పనతోనే సామాజిక న్యాయం లభిస్తుందని 2023లో మాలీల స్థితిగతులపై సర్వే పూర్తి చేసిన ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ వారు ఆ సర్వే రిపోర్ట్ ను వెంటనే కేంద్రానికి పంపించేలా చొరవ చూపి ఎస్టి హోదా కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని, అలాగే సర్వే రిపోర్ట్ ను పరిశీలించి వెంటనే మాలి, మధుర ,వాల్మీకి బోయ ఈ మూడు కులాలను కలిపి 10% గిరిజన రిజర్వేషన్లను పూర్తి చేసి సామాజిక న్యాయం అందించే బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని దీనికోసం కేంద్రమంత్రి కిషన్ రెడ్డి గతంలో ఇచ్చిన హామీ మేర ప్రత్యేక శ్రద్ధ వహించి మాలీలకు ఎస్టీ హోదా కల్పనలో విశేష కృషి చేయాలని అలాగే ఆదిలాబాద్ ఎమ్మెల్యే, ఎం.పీ, ఎమ్మెల్సీలు మరియు అన్ని రాజకీయ పార్టీల ప్రముఖ నేతలు విశేష కృషిచేసి మాలిలకు ఎస్టీ హోదా కల్పించి మాలి కులస్తుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని కోరారు. అఖిల భారతీయ మాలీ మహా సంఘ సభ్యులు సావిత్రిబాయి పూలే మహిళా మండలి సభ్యులు మాలీలకు ఎస్టి హోదా లభించాలని మనస్ఫూర్తిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను అభ్యర్థిస్తున్నారు. అభ్యర్థించిన వారిలో మాలి మహా సంగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాంబన్న శేండే, రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేష్ గురునూలే, రాష్ట్ర కోశాధికారి సతీష్ గురునులే ,మాలి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్ అంబేకర్ ,భాస్కర్ ప్రధాన్, అనిల్ కోట్ రంగే, మాలి మహా సంఘం జిల్లా అధ్యక్షులు విజయ్ వాడ గురే, ఉమ్మడి జిల్లా ప్రచార కార్యదర్శి మురళీధర్ నాగోషే, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు అడ్వకేట్ ఉమేష్ రావు ఢోలే ,మహిళా మండలి జిల్లా అధ్యక్షులు ఉజ్వల డోలే, కార్యవర్గ సభ్యులు మనిషా గురునులే, కల్పన పెట్కులే, గంగుతాయి శేండే కుటుంబ సమేతంగా కోరుతున్నారు.

# కలెక్టర్, ఎంపీలకు యువజన సంఘాల సన్మానం

- వీరి సేవలు మన జిల్లాకు కీర్తి కిరీటాలు
- యువజన సంఘాల అధ్యక్షుడు బాల శంకర్ కృష్ణ

-శెనార్తి మీడియా, ఆదిలాబాద్:

ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా,ఎంపీ గోడం నగేష్ పుట్టిన రోజు సందర్భాలను పురస్కరించుకొని యువజన సంఘాల జిల్లా అధ్యక్షుడు బాల శంకర్ కృష్ణ నేతృత్వంలో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలిసి వెళ్ళి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా అందుకున్న ఉత్తమ పురస్కారాలను మెమెంటోలు చిత్రీకరించిన మెమెంటో అందించి పూల బొకే శాలువాతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా అదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ బయోగ్రఫీ మెమెంటోలో





చిత్రీకరించి.. పూల బోకే శాలువాతో సన్మానించి మెమెంటోను అందించారు. ఒకరు అదిలాబాద్ జిల్లాలో తనదైన శైలిలో తనతోపాటు అధికారులు నడిపించి జిల్లా వాసులకు ఉత్తమ సేవలందించి అదిలాబాద్ కీర్తిని దేశ చరిత్ర పుటలలో నిలిపి దేశ ప్రధాని చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న వ్యక్తి అయితే..మరొకరు రాజకీయాలలో తనదంటూ శైలిలో ముందుకు నడుస్తూ... ఉమ్మడి జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్న అపర రాజకీయ మేధావి అని ఇరువురి పుట్టినరోజు ల సందర్భంగా యువజన సంఘాల ఆధ్వర్యంలో సన్మానించి సత్కరించడం జిల్లా చరిత్ర పుటలలో సువర్ణ అక్షరాలతో రాయబడాల్సిన అంశమని.. యువజన సంఘాల అధ్యక్షుడు బాల శంకర్ కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల అధ్యక్ష ఉపాధ్యక్షులు సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరం లో పాల్గొన్న బ్లూ భీమ్ యూత్ సభ్యులు



మండల కేంద్రానికి చెందిన బ్లూ భీమ్ యూత్ సభ్యులు పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ పురస్కరించుకొని జిల్లా కేంద్రం లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం లో పాల్గొని రక్తదానం చేశారు.. అనంతరం డిఎస్పీ జీవన్ రెడ్డి, ఎస్సై రాధికల చేతుల ఎస్సై రాధికల చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందుకున్నారు. ఈ కార్యక్రమం లో యూత్ సభ్యులు శివ సతీష్ అఖిల్ తదితరులు పాల్గొన్నారు

-శెనార్తి మీడియా, తలమడుగు :



## పోలీస్ అమర వీరుల దినోత్సవంలో రక్తదానం

### సామాజిక కార్యకర్త లింగంపెల్లి శశికాంత్



పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా పోలీస్ పరేడ్ మైదానంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు యువత రక్తదానం చేశారు.రక్తదానం గొప్పదని రక్తదానానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని సామాజిక కార్యకర్త లింగంపెల్లి శశికాంత్ అన్నారు.అనంతరం ఎస్పీ అఖిల్ మహాజన్ చేతుల మీదుగా శశికాంత్ ప్రశంస పత్రం అందుకున్నారు.

-శెనార్తి మీడియా, ఆదిలాబాద్:



## జిల్లా లో ఘనంగా దీపావళి వేడుకలు



-శెనార్తి మీడియా, ఆదిలాబాద్:

జిల్లాలో మంగళవారం దీపావళి పండగ సంబరాలు అంబరాన్నంటాయి. ఇంటింటా కుటుంబ సభ్యులు, దుకాణాల్లో వ్యాపా లక్ష్మిదేవి చిత్రపటానికి పూజలు చేశారు.. దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు..అనంతరం దీపా లను వెలిగించి ఆనందోత్సాహాల నడుమ టపాసులు కాల్చారు.

## ప్రతి ఒక్కరూ సామాజిక సేవలో ముందుండాలి



- ఎంఈఓ వెంకట్ రావ్
- పలు పాఠశాలల్లో విద్యార్థులకు టై, బెల్టుల పంపిణీ

-శెనార్తి మీడియా, తలమడుగు :

ప్రతి ఒక్కరూ సామాజిక సేవలు ముందుండాలని మండల విద్యాశాఖ అధికారి వెంకట్ రావ్ అన్నారు.. గురువారం ఖోడద్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న సందీప్ రెడ్డి తలమడుగు మండలం లో ని ఖోడద్, ఉండం, సుంకిడి, తాంసి మండలంలోని హస్నాపూర్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు టై, బెల్టులు పంపిణీ చేశారు... ఈ సందర్భంగా ఏర్పాటు చేసి కార్యక్రమాల్లో పాల్గొన్న మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య ఉందని ప్రతి ఒక్కరు వారి పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలన్నారు.. ఉపాధ్యాయుడిగా సందీప్ రెడ్డి చేస్తున్న సామాజిక సేవ కార్యక్రమాలను అభినందించారు... పేద విద్యార్థులకు టై, బెల్టులను పంపిణీ చేయడం హర్ష నియమని, ప్రతి ఒక్కరు సామాజిక సేవ లో ముందు ఉండాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో టియుటి ఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్, రిటైర్డ్ ఉపాధ్యాయుడు సంజీవ్ రెడ్డి, టి యుటిఎఫ్ జిల్లా సహా అధ్యక్షులు ప్రఫుల్ చందర్ రెడ్డి, జగన్, స్వామి రెడ్డి, సరస్వతి, సత్యనారాయణ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు






## పోలీస్ అమర వీరుల దినోత్సవంలో రక్తదానం

### రక్తదాన శిబిరంలో పాల్గొన్న ఆదిలాబాద్ మండల వాసులు



-శెనార్తి మీడియా, ఆదిలాబాద్:

పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా పోలీస్ పరేడ్ మైదానంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ రూరల్ మండలానికి చెందిన కాంగ్రెస్,బీజేపీ,బీఆర్ఎస్ నాయకులు,పలువురు యువత రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. రక్తదానం గొప్పదని రక్తదానానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. అనంతరం ఎస్పీ చేతుల మీదుగా వీరు ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అల్చెట్టి నాగన్న,కేమ శ్రీకాంత్,అడ కిరణ్,కృష్ణ,సాయి గౌడ్,చరణ్ గౌడ్,అక్షయ్,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.




## ఉపన్యాస పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థిని

### ప్రశంస పత్రం అందజేసిన కలెక్టర్

-శెనార్తి మీడియా, ఆదిలాబాద్:

అంతర్జాతీయ పర్యాటక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో జెడ్పిఎస్ఎస్ లక్ష్మీపూర్ విద్యార్థిని జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలించింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ రాజర్షి షా చేతుల మీదుగా ఆదిలాబాద్ లోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో ఆ తొమ్మిదవ తరగతి విద్యార్థిని తల్లెల కీర్తికి ప్రశంస పత్రం కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థినిని ఉపాధ్యాయులు కుటుంబీకులు అభినందించారు.